



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

ఆదివారం 7 సెప్టెంబర్ 2025 పేజీలు 8


# విద్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దటమే లక్ష్యం

## నిరంతరం కృషి చేస్తున్న విద్య ఐటీ శాఖల మంత్రి నారాలోకేష్





- ఆధునీకరించిన బి.ఎస్.ఆర్.కె మున్సిపల్ హైస్కూల్ ప్రారంభోత్సవం
- ప్రారంభించిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్
- రెండు కోట్ల పది లక్షల రూపాయలతో రెండో అంతస్తు నిర్మాణం
- ఉపాధ్యాయులను సత్కరించిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** రాష్ట్రాన్ని విద్యాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దటమే లక్ష్యంగా విద్య ఐటీ శాఖల మంత్రి నారాలోకేష్ కృషి చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి నో అడ్మిషన్ బోర్డులు పెట్టే విధంగా పాఠశాల విద్య వ్యవస్థలో వినూత్న మార్పులకు మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గం 8వ డివిజన్, జమ్మిచెట్టు సెంటర్ దగ్గర ఆధునీకరించిన బి.ఎస్.ఆర్.కె మున్సిపల్ హైస్కూల్ తరగతి గదుల ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం జరిగింది. నూతనంగా ఏర్పాటు చేసిన రెండో అంతస్తులోని తరగతి గదులను మిగతా 2లో

# ఏఐతో మీ వ్యాపారాభివృద్ధి మీ చేతుల్లోనే..

- గ్లోబల్ మార్కెట్లో స్వయం సహాయక మహిళల ఉత్పత్తులకు గిరాకీ
- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త స్ఫూర్తితో అడుగులు ముందుకు
- ఏఐ ఫర్ ష్యూర్ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ :** ప్రతి కుటుంబంలో ఒక మహిళను పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలోకి తీసుకొచ్చేందుకు ఏఐ ఫర్ ష్యూర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఉత్పత్తులను ఆధునిక సాంకేతికతతో గ్లోబల్ మార్కెట్లో అమ్మకాలు నిర్వహించుకొని.. ఆర్థిక ప్రగతి సాధించేందుకు అడుగులు ముందుకు వేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని రైతు శిక్షణ కేంద్రంలో డీఆర్‌డీఏ, మెప్మా, యూసీడీ సంయుక్త ఆధ్వర్యంలో ఒక కుటుంబం – ఒక పారిశ్రామికవేత్త – ఏఐ ఫర్ ష్యూర్ కార్యక్రమాన్ని కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా జిల్లాలో ఒక కుటుంబం – ఒక పారిశ్రామికవేత్త విధానాన్ని ముందుకు తీసుకెళుతున్నామని, ఇప్పటికే ఓ మంచి ఆలోచనను వ్యాపారంగా ఎలా మలచుకోవాలి, అవసర మైన ఆర్థిక వనరులను ఎలా సమకూర్చుకోవాలి? తదితర అంశాలపై మహిళా పారిశ్రామికవేత్తలతో బ్రాండింగ్, మార్కెటింగ్‌పై శిక్షణ ఇచ్చామని.. ఫలితంగా దాదాపు 700 మంది స్వయం సహాయక సంఘాల మహిళలు కొత్త వ్యాపారాలు ప్రారంభించి, లఖ్‌పతి దీదీలుగా ముందడుగు వేయడం జరుగుతోందన్నారు. మిగతా 2లో...



## 9న డా. ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం

- రాష్ట్ర గవర్నర్, యూనివర్శిటీ కులపతి జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ అధ్యక్షతన స్నాతకోత్సవం
- చీఫ్ కార్డియాక్ సర్జన్ డా. ఓపీ యాదవకు గౌరవ డాక్టరేట్ డిగ్రీ
- డాక్టర్ పి. చంద్రశేఖర్, ఉపకులపతి, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంద

**విజయవాడ బ్యూరో, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ :** డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం 27వ, 28వ స్నాతకోత్సవం సెప్టెంబర్ 9వ తేదీన నిర్వహించడం జరుగుతుందని విశ్వవిద్యాలయ విసి డాక్టర్ పి. చంద్రశేఖర్ తెలియజేశారు. శనివారం డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఉపకులపతి పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ కోవిడ్ వల్ల 2021 వ బ్యాచ్‌కి చెందిన 27వ, 2022 వ బ్యాచ్‌కి చెందిన 28వ స్నాతకోత్సవం నిర్వహించలేదన్నారు. సెప్టెంబర్ 9వ తేదీన తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళా క్షేత్రంలో 2



### జిల్లాలో యూరియా సరఫరా

# నిరంతరం కొనసాగుతుంది

### రైతులలో నమ్మకం పెంపొందించేందుకు కృషి చేయాలి...

### తంతకృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో యూరియా సరఫరా నిరంతరం కొనసాగుతుందని రైతులలో నమ్మకం పెంపొందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి యూరియా సరఫరాపై సంబంధిత అధికారులతో 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## 9న డా. ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం



ఉదయం 11.30 నిమిషాలకు 27 వ, 28 వ స్నాతకోత్సవాలు రాష్ట్ర గవర్నర్ విశ్వ విద్యాలయ కులపతి జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందన్నారు. యూనివర్శిటీ ప్రధానం చేసే గౌరవ డాక్టరేట్ కోసం ముగ్గురు పేర్లతో గవర్నర్ కు పంపించగా డిల్లీలోని నేషనల్ హార్ట్ ఇనిస్టిట్యూట్ కు చెందిన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్& చీఫ్ కార్డియాక్ సర్జన్ డా. ఓపీ యాదవ కు గౌరవ డాక్టరేట్ డిగ్రీ కి ఎంపిక చేశారన్నారు. 27 వ స్నాతకోత్సవానికి 53 మంది విద్యార్థులకు, 28 వ స్నాతకోత్సవానికి 67 మంది విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ మెడల్స్ అందించనున్నారన్నారు. వచ్చే ఏడాది నుంచి రెగ్యులర్ గా స్నాతకోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. యూనివర్శిటీలో రీసెర్చ్ యాక్టివిటీస్ కొరకు 75 లక్షల గ్రాంట్ ఇవ్వటం జరిగిందన్నారు. యూనివర్శిటీ రిజిస్ట్రార్ డా. వి. రాధికా రెడ్డి మాట్లాడుతూ 2021, 2022 సంవత్సరాలకు సంబంధించిన 27 వ, 28 వ స్నాతకోత్సవాలను ఒకేసారి నిర్వహించడం జరుగుతుందన్నారు. 21 వ స్నాతకోత్సవానికి సంబంధించి 53 మంది విద్యార్థులకు 72 మెడల్స్ ( 55 గోల్డ్, 17 సిల్వర్), 18 క్యాష్ ప్రైజ్ లు, 28 వ స్నాతకోత్సవానికి సంబంధించి 67 మంది విద్యార్థులకు 84 మెడల్స్ ( 60 గోల్డ్, 24 సిల్వర్), 20 క్యాష్ ప్రైజ్ లు అందించనున్నారన్నారు. పీహెచ్ డీ పూర్తి చేసిన 5 మందికి పీహెచ్ డీ పట్టాలు, సూపర్ స్పెషాలిటీ లో 1 కి డిగ్రీ అందించనున్నారు. మెడల్స్ వచ్చిన వారు స్నాతకోత్సవానికి వచ్చి తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్ డీ డైరెక్టర్ డాక్టర్. సూర్యప్రభ, జాయింట్ రిజిస్ట్రార్ (అకడమిక్) కే. నీలిమ, డిప్యూటీ రిజిస్ట్రార్ కే. సుసన్న రామర్స్, ప్రెస్ అండ్ మీడియా కన్వీనర్ ఎమ్.వీ. అక్కి రాజు లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలసిన వడ్డెర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మహాలక్ష్మీ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఇటీవల నియమితులైన జె.మహాలక్ష్మి... మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదును ఐతవరంలోని ఆయన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామానికి చెందిన మహాలక్ష్మి తెలుగుదేశం పార్టీలో చురుగ్గా పనిచేశారు. ఆమె పనితీరును గుర్తిస్తూ ఈ పదవిని కేటాయించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి పంచుకున్నారు. మహాలక్ష్మికి...ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, లక్ష్యాలను సాధిస్తూ ఇచ్చిన పదవికి వన్నె తీసుకురావాలని, మంచి పేరు తెచ్చుకోవాలని ఆమెకు సూచించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందజేత



**చల్లపల్లి మేజర్ న్యూస్:** మంగళపురం గ్రామంలో రైతులకు 15.075 టన్నుల యూరియాను రైతులకు అందజేయడం జరిగినది. త్వరలో మిగిలిన రైతులకు కూడా పిఏసిఎస్ ద్వారా యూరియాను అందజేయటం జరుగుతుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, రాబోయే రోజుల్లో పిఏసిఎస్‌లు, ప్రైవేట్ షాప్‌ల ద్వారా యూరియా సరఫరా పెంచటానికి చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయని మండల వ్యవసాయ అధికారి కె మురళీ కృష్ణ తెలియజేయటం జరిగినది. ఈ కార్యక్రమం లో వి ఏ ఓ లు, పిఏసిఎస్, పోలీసు, రెవెన్యూ, మన గ్రోమోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దటమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)





ఎంపీ కేశినేని శివనాథ్ శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి తో కలసి ప్రారంభించి తరగతి గదులను ప్రరిశీలించారు. అలాగే ఎంపీ కేశినేని శివనాథ్ ఈ పాఠశాలలో కేశినేని ఫౌండేషన్ ద్వారా తన సొంత నిధులతో ఏర్పాటు చేయించిన లాంగ్ జంప్ పిట్ ను పరిశీలించారు. అలాగే టీచర్స్ డే సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా శాలువాతో సన్మానించి జ్ఞాపికలు బహుకరించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కార్పొరేషన్ ద్వారా అలాగే దాతల సహ కారంతో రెండు కోట్ల 10లక్షల మేర నిధులతో రెండో అంతస్థు నిర్మాణం చేయ డంతో పాటు, 14 తరగతి గదులు అదనంగా నిర్మించటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన టీచర్స్ డే వేడుకల్లో ఉత్తమ ఉపాధాయ్యులను సత్కరించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని ఇందుకు దాతలు కూడా సహకరించాలని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ విజయవాడ నగరంలో మొఘల్ రాజపురం జమ్మిచెట్టు వద్ద వున్నా బి.ఎస్.ఆర్.కె స్కూల్ కు మంచి పేరు ఉందని పేర్కొన్నారు. 2014 లో చంద్రబాబు పిలుపు మేరకు అమ్మ అసోసియేషన్ ముందుకు వచ్చి పాఠశాల అభివృధికి సహకరించారని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో చదువుకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నాణ్యమైన విద్య అందుకునేందుకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి మాట్లాడుతూ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కు ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలకు అవసరమైన రంగులు త్వరలో వేయిస్తామన్నారు.. ఈ స్కూల్ అభివృద్ధికి అమ్మ అసోసియేషన్ ముందు నుంచి సహాయ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ పాఠశాలను అత్యాధునికంగా తీర్చిదిద్దేందుకు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ల సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టార్ శ్రీనివాస్, 8వ డివిజన్ ప్రెసిడెంట్ కొత్తపల్లి రమేష్, సెక్రటరీ నారు రామారావు, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, మోడరన్ అకాడమీ ఫౌండర్ సుంకర పాపారావు, అమ్మ అసోసియేషన్ ప్రెసిడెంట్ సతీష్, మాజీ ప్రెసిడెంట్ యార్లగడ్డ సుబ్బారావు, మాజీ కార్పొరేటర్ దోమకొండ జ్యోతి, టిడిపి మహిళ నాయకురాలు అరుణ, దయాల శిరీష గాంధీ, జ్యోతి,, టిడిపి నాయకులు చలసాని రమణ, యెర్నేని వేద వ్యాస్, మల్లెల రామ కృష్ణ, గద్దె రంగరావు, శివయ్య, గెడ్డం హరి పాల్గొన్నారు.



# జిల్లాలో యూరియా సరఫరా నిరంతరం కొనసాగుతుంది

(మొదటిపేజీ తరువాయి)

టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోయూరియా సరఫరా నిరంతరం కొనసాగించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఈ విషయమై రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించి వారిలో నమ్మకాన్ని పెంపొందించాలన్నారుమన గ్రోమోర్ కేంద్రాల నుండి వీలైనంతవరకు యూరియాను గ్రామాలకు తీసుకొని వెళ్లి అక్కడి రైతులకు పంపిణీ సాఫీగా చేయాలని ఆదేశించారు. యూరియా ఒకే చోట ఎక్కువగా పంపిణీ చేయరాదని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల పరిధిలో ఉన్న గ్రామాలన్నిటికీ ఒకే చోట ఇవ్వడం వలన పెద్దగా రైతులందరూ గుమికూడి బారులుగా ఉంటున్నారని, అలా కాకుండా గ్రామాలకు వెళ్లి రైతులకు సజావుగా పంపిణీ చేయాలన్నారు. ఐఎఫ్ఎంఎస్ లో యూరియా పొందిన రైతులకు వెంటనే బయోమెట్రిక్ వేయించాలని, ఎప్పటికప్పుడు తాజా సమాచారంతో ఆన్లైన్లో వివరాలు నమోదు చేయాలన్నారు. సాధ్యమైనంత వరకు రైతులను ఎక్కువసేపు క్యూలలో ఉండకుండా తగిన విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈరోజు 1,300 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు వస్తుందన్నారు. సాధారణ రైతులతో పాటు, కౌలు రైతులకు కూడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా యూరియాను పంపిణీ చేయాలన్నారు. ఇందుకోసం సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు సమన్వయంతో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు యూరియాపై తాజా సమాచారాన్ని కోరుతున్న దృష్ట్యా, జిల్లాలో భౌతికంగా ఎంత మేరకు యూరియా నిల్వలు ఉన్నాయి అనే వివరాలను గూగుల్ స్ప్రెడ్ షీట్ లో వెంటనే నమోదు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో మీడియా ప్రతినిధులు ఎవరైనా సరే యూరియా సరఫరాలో రైతులకు కలిగే ఇబ్బందులను తెలియజేస్తే వారి వద్ద ఉన్న సమాచారం సజావుగా తెలియజేయడంతో పాటు ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకొని రావాలన్నారు. వార్తాపత్రికలలో యూరియా పై వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించి ఎప్పటికప్పుడు వివరణలు జారీ చేయాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, మార్క్ఫెడ్ జిల్లా మేనేజరు మురళీ కిషోర్, తదితర వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# ఏఐతో మీ వ్యాపారాభివృద్ధి మీ చేతుల్లోనే..




(మొదటిపేజీ తరువాయి)

ఇప్పుడు స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఉత్పత్తులను గ్లోబల్ మార్కెట్‌కు చేరువచేసుకునేందుకు ఆధునిక సాంకేతికతను ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై ఏఐ నిపుణులతో 160 మంది స్వయం సహాయక సంఘాల మహిళా వ్యాపారవేత్తలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వివరించారు. చాట్‌జీపీటీ వంటి వాటి సహాయంతో బ్రోచర్లు, ఫ్లయర్లు, బ్యానర్లు వంటి వాటిని తయారు చేసుకోవడం, రీల్స్, షార్ట్స్‌ను రూపొందించి వాటిని వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టా తదితర సోషల్ మీడియా వేదికల్లో పోస్ట్ చేయడం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. డిజిటల్ మార్కె టింగ్, ఈ-కామర్స్ అవకాశాలను అందిపుచ్చుకునేలా చేయిపట్టి నడిపిం చడం జరుగుతోందన్నారు. పేపరుతో రూపొందించిన పర్యావరణహిత అం దమైన బొమ్మలు, అలంకరణ ఉత్పత్తులు, వస్తువులు, హెర్బల్ ఉత్పత్తులు, మిల్లెట్స్ - తాటిబెల్లంతో తయారుచేసిన ఆరోగ్యకర ఆహార ఉత్పత్తులు, స్పోర్ట్స్ వేర్, సంప్రదాయ, ఫ్యాషన్ వస్త్రాల డిజైన్లు, లెదర్ వస్తువులు వంటివి మన మహిళా శక్తి సృజనాత్మకతకు ప్రతిరూపాలని.. వీటిని గ్లోబల్ మార్కెట్‌కు చేరువ చేయడం ద్వారా ఆర్థిక సాధికారత.. ఆపై జీవన ప్రమాణాలు, తలసరి ఆదాయం వృద్ధి సాధ్యమవుతుందన్నారు. స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనకు ఇది తొలి అడుగు అని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. నిట్ - వరంగల్ ప్రొఫెసర్ డా. స్ఫూర్తి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి విజ్ఞప్తి మేరకు ఓ మంచి కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందని.. రెండు సెషన్లలో ఆరుగంటల పాటు స్వయం సహాయక సంఘాల మహిళా వ్యాపారవేత్తలకు ఏఐతో పాటు డిజిటల్ మార్కెటింగ్ వేదికలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచార రావు, యూసీడీ పీవో పి.వెంకట నారాయణ, గ్రామీణ జిల్లా సమాఖ్య ప్రెసి డెంట్ కె.కల్పన, అర్బన్ జిల్లా సమాఖ్య ప్రెసిడెంట్ కె.మీనాక్షి పాల్గొన్నారు.



# దివిసీమ ప్రగతిలో కృష్ణారావు పాత్ర చిరస్మరణీయం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమ ప్రగతిలో మండలి వెంకట కృష్ణారావు పాత్ర చిరస్మరణీయమని ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ అన్నారు. శనివారం స్థానిక వంతెన సెంటరులో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ ఎంపీ కృష్ణారావు శత జయంతి సందర్భంగా కృష్ణారావు విగ్రహానికి నియోజకవర్గ కూటమి పార్టీల మహిళా నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కనకదుర్గ మాట్లాడుతూ మండలి వెంకట కృష్ణారావు ఉమ్మడి రాష్ట్రంలో ఎంపీగా, అనేక శాఖలకు మంత్రిగా తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో రాష్ట్ర అభివృద్ధికి, దివిసీమను దివ్యసీమగా తీర్చిదిద్దేందుకు విశేష కృషి చేశారని తెలిపారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, అవనిగడ్డ గాంధీక్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దివి ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, గాంధీక్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, చల్లపల్లి ఎంపీపీ కోట విజయ రాధిక, స్టేట్ ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, పీఏసీఎస్ చైర్మన్ మాదివాడ రత్నారావు, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీలు దిడ్ల ప్రసాద్, బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు బండే రాఘవ, యాసం శ్రీరాములు, బచ్చు శ్రీహరి, గుగ్గిలం శ్యాంకుమార్, యలవర్తి చిన్నా, కూనపరెడ్డి చంద్రశేఖర్, బడే సుబ్బారావు, అన్నపరెడ్డి వెంకటస్వామి, తుంగల లక్ష్మి, గరికపాటి శ్రీను, ముళ్లపూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## దివిసీమ గాంధీ - ఎంవిఆర్ శత జయంతి వేడుకలు

**నాగయలంక సెప్టెంబర్ /6 మేజర్ న్యూస్ :** దివిసీమ గాంధీ మండలి వెంకట కృష్ణారావు శతజయంతి మహోత్సవాల్లో భాగంగా శనివారం మండలి వెంకట కృష్ణా రావు,విగ్రహానికి విశ్రాంతి మండల విద్యాశాఖ అధికారి తలశిల. రామకృష్ణ (చౌదరి మాస్టర్)పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈరోజు జరిగిన శతజయంతి వేడుకల కమిటీ ఆధ్వర్యంలో వేడుకల్లో కమిటీ సభ్యులు తలశిల.స్వర్ణలత మండల భారతీయ జనతా పార్టీ ప్రెసిడెంట్, గుడివాక శివాజీ, గుడివాక శివరావు సీనియర్ బిజెపి నాయకులు చెన్నగిరి. లతా మోహన్, మెండు.లక్ష్మణరావు ఉప్పల ప్రసాద్ తాడేపల్లి వెంకట పాపారావు మాది వాడ.అర్జున్ రావు గాంధీ రేమాల. బాబూరావు, ముక్కోల్లు. శివరావు, మర్రిపాలెం మాజీ సర్పంచ్ బండ్రెడ్డి బోసు తదితరులు మండలి అభిమానులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేసినారు.

# రాష్ట్రాభివృద్ధికి ఎలాంటి విఘ్నాలు లేకుండా ఆశీస్సులు అందించాలి








**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** తొలి పూజలు అందుకునే విఘ్నేశ్వరుడు రాష్ట్రాభివృద్ధికి ఎలాంటి విఘ్నాలు లేకుండా ఆశీస్సులు అందించాలని ప్రార్థించినట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడించారు. విజయవాడ తూర్పు నియోజకవర్గం 6వ డివిజన్ చుట్టుగుంట లోని ఈ –సేవ పక్క రోడ్డలో గల కరెంట్ ఆఫీస్ ముందు శ్రీ లంబోధరాయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చవితి పందిరిలోని వినాయక విగ్రహాన్ని శనివారం ఎంపీ కేశినేని శివనాథ్ దర్శించుకుని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వినాయకుడ్ని దర్శించేందుకు విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరాలకు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు కరీముల్లా, కమిటీ నిర్వాహకులు ముద్దాడ సురేష్, కోనా నాగ ఘన స్వాగతం పలికారు. వినాయకుడి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ పండితులు అందించిన తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ భగవంతుడి కరుణా కటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా వుండాలని, ప్రతి ఇంట సుఖ సంతోషాలు, సిరి సంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టీడీపీ నాయకులు పి.శ్రీను, కోడెల మల్లేష్ యాదవ్, కోడెల నాని, బాలాజీ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నాగాయలంకలో శ్రీ మహాగణపతి నిమర్జన కార్యక్రమాలు



**నాగాయలంక సెప్టెంబర్ /6 మేజర్ న్యూస్:** దివిసీమ ప్రాంత నాగాయలంక గ్రామములో ప్రసిద్ధి గాంచిన శ్రీ ప్రసన్న గణపతి ఉత్సవ పందిరిలో కొలువు తీరిన,మహాగణపతి నిమజ్జన కార్యక్రమం ఈరోజు అంగరంగ,వైభవంగా,మేళతాళాలతో భక్తి పార వశ్యము తో జరిగినది. ముందుగా శ్రీ ప్రసన్న గణపతి స్వామివారికి పూజా కార్యక్రమంలో చేసి నైవేద్యం సమర్పించి హారతులు ఇచ్చి వంశపారం పర్య ధర్మకర్తలైన చిట్టా వారి వంశస్థులు పూజా కార్యక్రమాలు నిర్వహించి శ్రీ మహాగణపతి స్వామి వారిని ఊరేగింపుగా నది జలాలలో నిమజ్జనం చేయుటకు చుట్టుపక్కల ప్రాంత వ్యాపారస్తులు అందరూ సమిష్టిగా తమ తమ వ్యాపార సముదాయము లను,మూసి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనితిరి, మరొక వినాయక ప్రతిమ తిప్పాలెం గ్రామం లోని వేంచేసియున్న గణపతి స్వామి వారిని మేళ తాళాలతో ఊరేగింపుగా నాట్య విన్యాసాలతో, డప్పు వాయిద్యాలతో స్వామివారిని సకల భోగభాగ్యాలు కలగ జేయ మని, విఘ్నములు లేకుండా చూడమని, ప్రజలందరికీ సకల భోగ భాగ్యాలు,సిరి సంపదలు,కలిగించమని, ప్రార్థించు చూ మహాగణపతి ప్రతిమలను కృష్ణానది ఒడ్డున ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో పుష్కర ఘాట్ వద్ద నిమజ్జనం చేసినారు.ఈ తొమ్మిది రోజులుగా ఈ తొమ్మిది రోజులుగా జరుగుతున్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి శ్రీ వరసిద్ధి వినాయక స్వామి కార్యక్రమాలను కార్యక్రమాలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతమైన వాతావరణం లో నిమర్జనా కార్యక్ర మాలు, నాగాయలంక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కలిదిండి రాజేష్,స్టేషన్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తూ,నాగాయలంక మండల పరిధిలోని 22 గ్రామాల ప్రజల గణేష్ విగ్రహాలకు,కమిటీ వారి సహాయ సహకారంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాలు ప్రశాంతమైన వాతావరణంలో చేయుటకు సహకరించారు.



# నేడు మంచినీటి సరఫరా ఉండదు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు గ్రామపంచాయతీల ఏరియాలో గల ప్రధాన మంచినీటి ట్యాంకు వద్ద గల పైపులు తుప్పు పట్టినందున వాటి స్థానంలో నూతన పైపులు వేయుచున్నందున ఆదివారం నాడు గ్రామంలో మంచి నీటి సరఫరా నిలుపుదల చేయబడునని పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు తెలిపారు. గ్రామ ప్రజలు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## ముసాఫిర్ ఖానా కోశాధికారిగా ఖాదర్



**విజయవాడమేజర్ న్యూస్ :** వన్ టౌన్ పంజా సెంటర్ సమీపంలోని షా జహూర్ ముసాఫిర్ ఖానా కోశాధికారిగా సయ్యద్ ఖాదర్ హుస్సేన్ నియమితుల య్యారు. ఈ సందర్భంగా ఆయనకు టీడీపీ 53వ డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ జాహిద్, మరికొందరు నాయకులు, ముస్లిం మైనారిటీ పెద్దలు అభినందనలు తెలిపారు. తనపై నమ్మకంతో ప్రతిష్టాత్మకమైన ముసాఫిర్ ఖానా కోశాధికారిగా నియమించిన వక్ఫ్ బోర్డుకు, సహకరించిన టీడీపీ ముఖ్య నాయకులకు ఖాదర్ ధన్యవాదాలు తెలిపారు.

## గోద్రేజ్ జెర్సీతో ఈ పోషకాహార వారంలో పనీర్ సామర్థ్యాన్ని తెలుసుకోండి

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో శాఖాహార ఆహారంలో ప్రోటీన్ కు సంబంధించి అత్యంత కీలకమైన మూలంగా, పనీర్ ఎల్లప్పుడూ నిలుస్తుంది. సమతుల్య పోషకాహారాన్ని నిర్ధారించడంలో ఇది అతి ముఖ్యమైన పాత్రనూ పోషిస్తుంది. మాంసాహారులు అనేక రకాల ప్రోటీన్ అవకాశాలను ఆస్వాదిస్తున్నప్పటికీ, శాఖాహారులకు, పనీర్ అత్యంత ఆరోగ్యకరమైన,ప్రభావవంతమైన ఎంపికగా ఉంది. ఇది రోజువారీ భోజనంలో భర్తీ చేయలేని ఆహారంగానూ నిలుస్తుంది. శాఖాహారంలో పనీర్ పాత్ర గురించి గోద్రేజ్ జెర్సీ మార్కెటింగ్ హెడ్ శంతను రాజ్ మాట్లాడుతూ, "పనీర్ కేవలం ప్యాక్ చేయబడిన ఆహార పదార్థం కాదు, సమతుల్య ఆహారంలో తప్పని సరిగా ఉండవలసిన పదార్థం. సహజ ప్రోటీన్ పొందేందుకు చక్కటి మూలం. ఒక పనీర్ ప్యాక్‌లో దాదాపు ఆరు గుడ్ల విలువైన ప్రోటీన్ లభిస్తుంది. ఈ న్యూట్రిషన్ వీక్‌లో, పనీర్‌ను కేవలం ఒక పదార్థం కంటే ఎక్కువగా గోద్రేజ్ జెర్సీ వేడుక జరుపుకుంటోంది" అని పేర్కొన్నారు.

## మరణించిన హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగ రంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా మరణించిన లేక పదవీ విరమణ చేసిన వారు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా చేయడానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనం నుండి సదరు చనిపోయిన హోంగార్డు కుటుంబాలకు లేదా పదవీ విరమణ చేసిన హోంగార్డులకు ఆర్థిక ఆసరా కల్పిస్తున్న విషయం విదితమే. ఈ సందర్భంగా హోంగార్డ్ (హెచ్.జి. నెం 941) ఎన్.అర్జునరావు (50 సం.) విజయవాడ నగర హోంగార్డు యూనిట్‌లో విధులు నిర్వహిస్తూ ప్రధానమంత్రి బందోబస్త్ నిమిత్తం విశాఖపట్నం వెళ్లి విధులు నిర్వహిస్తున్న సమయంలో హార్ట్‌ఎటాక్‌తో మరణించినారు. మరణించిన హోంగార్డు ఎన్.అర్జునరావు కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ. 5 లక్షల నగదు చెక్కును శనివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నగర పోలీస్ కమి షనర్ ఎస్.వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ చేతులమీదుగా ఎన్.అర్జునరావు భార్య ఎన్.వి.లక్ష్మికి అందజేయటమైనది. ఈ కార్యక్రమంలో హోంగార్డు ఆర్.ఐ. కె.సుధాకర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**ఎన్టీఆర్ జిల్లా, సెప్టెంబర్ 06,మేజర్ న్యూస్ :** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వన్ స్టాప్ సెంటర్ (విజయవాడ)లో అడ్మినిస్ట్రేటర్ ఒక పోస్ట్, సైకో సోషల్ కౌన్సెలర్ ఒక పోస్టు భర్తీచేసేందుకు గతేడాది అక్టోబర్ 16ననోటిఫికేషన్ ఇచ్చి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని.. అయితే ఇంటర్వ్యూలో ఎవరూ అర్హత సాధించనందున తిరిగి నోటిఫికేషన్ జారిచేసినట్లు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం తెలిపారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాంట్రాక్టు లేదా ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేసేందుకు స్థానిక అర్హులైన 18 నుండి 42 సంవత్సరాల వయసు కలిగిన మహిళా అభ్యర్థులు నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ మహిళలకు 5 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాలు గరిష్ట వయసులో సడలింపు ఉంటుందన్నారు. సెప్టెంబర్ 9 వరకు ఆసక్తిగల స్థానిక మహిళా అభ్యర్థులు ntr.ap.gov.in నుండి దరఖాస్తులు డౌన్లోడు చేసుకొని.. పూర్తిచేసి, ధ్రువీకరణ పత్రాల నకళ్లను గజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి.. ఆ దరఖాస్తులను జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి వారి కార్యాలయం, డోర్ నెంబర్ 31-4-29/A, గద్దె పూర్ణచంద్రరావు విధి, మారుతీనగర్ సెకండ్ లేన్, విజయవాడ కార్యాలయంలో అభ్యర్థులు స్వయంగా సమర్పించాలని తెలిపారు.




## శ్రీకొండలమ్మ సన్నిధిలో రైల్వే రిజిస్ట్రార్ ప్రదీప్ పూజలు

### ఆదివారం పౌర్ణమి రోజున 9గంటలకు చండీహోమం

### చంద్రదర్శనంతో 12 గంటలకు దర్శనం నిలిపివేత

### సోమవారం ఉదయం 9 గంటలకు పునఃదర్శనం

**గుడ్లవల్లేరు సెప్టెంబరు 6 మేజర్ న్యూస్ :** మండలం, వేమవరం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానమునకు రైల్వే క్లెయిమ్ ట్రిబ్యునల్ సికింద్రాబాద్ బెంచ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్, ఎమ్.ప్రదీప్ కుమార్ సతీ సమేతముగా శ్రీ కొండాలమ్మ అమ్మవారిని శనివారం దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు శ్రీ అమ్మవారి చిత్ర పటము, ప్రసాదములు అంద జేసి, దుశ్శాలువాతో సత్కరించారు. భక్తులకు విజ్ఞప్తి: కృష్ణా జిల్లా, గుడ్లవల్లే రు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మ వారి దేవస్థానంలో ది.07.09.2025 ఆదివారము పౌర్ణమి రోజున ఉద యం 9గం.లకు చండీ హోమం జరుగును. మధ్యాహ్నం గం.12.30 ని. ల నుండి చంద్ర గ్రహణము కారణముగా శ్రీ అమ్మవారి దర్శనము నిలిపివేయ బడును, భక్తులు గమనించి సహకరించవలసిందిగా కోరుచూ, మరుసటి రోజు అనగా 08.09.2025 సోమవారం విడుపు స్నానం, శ్రీ అమ్మవార్లకు ఏకాంత అర్చనలు పూజా కార్యక్రమం అనంతరం ఉదయం 9 గం.లకు పునః దర్శనము కల్పించబడునని తెలుపుతూ, భక్తులు యావన్మందీ గమనించా లని దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు కోరారు.


## గోమాతలకు దాతలు సహకారాలు అందించండి

### మార్కెట్ యార్డ్ చైర్మన్, కుంచే నాని



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మార్కెట్ యార్డ్‌లోని బృందావ నపుర గో సంఘం ఆధ్వర్యంలో అసిస్టెంట్ కమిషనర్ ఎం. గోపాల్ రావుకు మల్లికా దీప్తి, మల్లికా కీర్తిల జన్మదినం పురస్కరించుకుని శనివారం మార్కెట్ యార్డ్ చైర్మన్, కుంచే నాని, బ్రాహ్మణ సంఘం నాయకుడు, పి. వి. ఫణి కుమార్ లు గోమాతలకు రెండు క్వింటాళ్ల తౌడు అందజేయడమైనది. ఈ సందర్భం గా మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని మాట్లాడుతూ. మార్కెట్ యార్డ్ లో ఉన్న గోవులను కాపా డుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, గోమాత లకు స్వచ్ఛందంగా దాతలు ముందుకు వచ్చి వరిగడ్డి, తౌడు, తెలగపిండి, పచ్చి గడ్డి ఇలాంటివి బహుకరించి గోమాతలను ఆదుకోవాలని కోరారు. మల్లికా దీప్తి, మల్లికా కీర్తిల పుట్టినరోజు వేడుకలకు ఆర్భాటాలకు పోకుండా గోమాతలకు రెండు క్వింటాళ్ల తౌడు అందించడం అభినందనీయమని, ఇలా ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు గోమాతలకు అందించాలని కుంచే నాని కోరారు.

## మహిళలు రాజకీయంగా ఎదగాలి : ఎమ్మెల్యే మండలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మహిళలు రాజకీయంగా ఎదగాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఏపీ నాటక అకాడమీ డైరెక్టరుగా ఇటీవల నియమితురాలైన చల్లపల్లి ఎంపీటీసీ సభ్యురాలు పైడిపాముల స్వప్న దంపతులు బుద్ధప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మిషన్ డైరెక్టర్, మాజీ వైస్ ఎంపీపీ బోలెం నాగమణి, స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, చల్లపల్లి గ్రామ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, చల్లపల్లి ఎంపీపీ కోట విజయ రాధిక, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, టీడీపీ నాయకురాలు బావిశెట్టి కనకదుర్గ పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గం ఆలయాభివృద్ధికి కృషి చేయాలి




## శ్రీ గంగా పార్వతీ సమేత వసంత మల్లికార్జున దేవస్థానం నూతన పాలక వర్గం ప్రమాణా స్వీకారం

### పిల్లా సుదర్శన్ రావు ఆలయ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం

### కమిటీ చైర్మన్ తో పాటు సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించిన ఎంపీ కేశినేని శివనాథ్

**విజయవాడ పశ్చిమ, మేజర్ న్యూస్ :** శ్రీ గంగా పార్వతీ సమేత వసంత మల్లి కార్జున దేవస్థానం (బుద్ధువారి గుడి) అభివృద్ధి నూతన కమిటీ కృషి చేయా లని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ వసంత మల్లికార్జున స్వామి వార్ల దేవ స్థానం (బుద్దు వారి శివాలయం) ఆలయ చైర్మన్ గా పిల్లా సుదర్శన రావు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం శనివారం ఆ ఆలయ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీ కేశి నేని శివనాథ్‌కి నూతన కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చా రణలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆ తర్వాత శ్రీ గంగా పార్వతీ సమేత వసంత మల్లికార్జున దేవ స్థానం కమిటీ చైర్మన్‌గా నియమితులైన పిల్లా సుదర్శన్ తో పాటు కమిటీ సభ్యులు నందే విజయలక్ష్మి, దుర్గి భార్గవి శ్రీ దుర్గా, గండికోట పుష్పవతి, చిం తాడ ఫల్గుణ్ కుమార్, ఉప్పాడి రాము, పలివేల బుజ్జి ఆనంద్, పూనూరి గం గాధర్ రావు, సిహెచ్ చంద్రశేఖర్ ధర్మకర్తగా కమిటీ సభ్యులందరితో ఎంపీ కేశినేని శివనాథ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ భక్తులకి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడా లని సూచించారు. అలాగే రాబోయే దసరా, పుష్కరాల ఉత్సవాలకు భక్తులకి అన్ని సదుపాయాలు కల్పించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. విజయ వాడలో దసరా ఉత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అక్టోబర్ 2 వతేదీ వరకు విజయవాడ ఉత్సవ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో మరిన్నీ నిధులు తీసుకు వచ్చి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న, నియోజకవర్గ పరిశీలకులు చిట్టాబత్తుని శ్రీనివాస రావు, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శులు ఎమ్.ఎస్.బేగ్, ఎలకల నూకాలమ్మ, నగరాల కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ల తిరుమల్లేష్, గరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుఖాసి కిరణ్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫైజాన్, గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాలా మాధవ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ, ముసాఫిర్ ఖానా అధ్యక్షుడు సయ్యద్ సలీమ్, సెక్రటరీ షేక్ అమానుల్లా, డివిజన్ అధ్యక్షులు కుంచం దుర్గరావు, గంగాధర రెడ్డి, బడుగు వెంకన్న, జోగేష్, అమర మురళీ, ఈగల సాంబ, అజీజ్, జాహీద్, చిన్న సుబ్బయ్య, క్లస్టర్ ఇన్చార్జ్ ధనేకుల సుబ్బారావు, సీనియర్ నాయకులు గుర్రం కొండ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి రూ.51,116లు విరాళం

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ సెప్టెంబరు 06 :** శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి దేవాలయ గోపురం జీర్ణోధరణ, ఆలయ ఆధునీకరణ పనులకు, గ్రామ దేవత గంగానమ్మ అమ్మవారి ఆలయ జీర్ణోధరణ పునః నిర్మాణానికి గాను కీ. శే. పొట్లూరి వెంకటేశ్వర రావు, జయప్రదాదేవిల జ్ఞాపకార్థం వైజాగ్ లో స్థిరపడిన పొట్లూరి శ్రీనివాసరావు రూ 51116/-లు విరాళంగా అందచేశారు. విరాళం రు.51116/-లు కమిటీ పెద్దలు ఎఎంసి మాజీ చైర్మన్ వల్లభనేని వెంకట్రావు కు శనివారం అందచేసారు. కమిటీ సభ్యులు సంత కమిటీ అధ్యక్షులు వల్లభనేని సుబ్బారావు, కార్యదర్శి ఈడ్పుగంటి ఉమామహేశ్వరరావు, ఎఎంసి చైర్మన్ పొట్లూరి రవికుమార్, వల్లభనేని వరప్రసాద్, పిఏసిఎస్ చైర్మన్ యెనిగళ్ళ



నాగేశ్వరరావు, పోలవరపు వెంకట్రావు, యలమంచిలి రామకోటేశ్వరావు, చాపరాల సుధాకర్, పాతూరి బుజ్జి, కోలా రాధాకృష్ణ తదితరులు

# ముసాఫిర్ ఖానా లీజు టెండర్లు రద్దు చేయండి !

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఎంతో చారిత్రాత్యక నేపథ్యం కలిగిన విజయ వాడ వించిపేటలోని ముసాఫర్ ఖానాను టెండర్ల ద్వారా ప్రయివేటు వ్యక్తలకు ధారాత్తం చేసేందుకు కుటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను విరమిం చుకోవాలని కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేస్తున్నది. అది ప్రయివేటు వ్యక్తుల చేతుల్లో పడితే, అదొక వాణిజ్య కార్యకలాపలకు నెలవుగా మారి, ఆ భవనం ప్రాశస్త్యా న్ని కోల్పోతుందని అది ఎందుకు స్థాపించారో, ఆ ఉద్దేశం నెరవేరదని ఎపిసిసి మైనారిటీ సెల్ రాష్ట్ర పరిశీలకుడు షేక్ బాజీ ఆవేదన వ్యక్తం చేశారు. ఎపుడో బ్రిటిష్ కాలంలో, అక్కడ భవనం నిర్మించారని, వివిధ ప్రాంతాల నుండి అప్ప ట్లో విజయవాడ మీదుగా ప్రయాణం చేసే వారు, సేద తీరేందుకు ఉద్దేశించి నిర్మించిన ఆ భవనం దశాబ్దాలుగా 'ముసాఫిర్' (యాత్రికులకు)లకు ఆశ్రయ మించ్చేందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో రు.14 కోట్లతో పాత కట్టడం స్థానంలో ఆధునిక భవంతిని నిర్మించారన్నారు. ఇందులో పలు సమావేశ మందిరాలు, విశ్రాంతి గదులు ఉన్నాయన్నారు. ఇప్పటిక కూడా ఈ భవనం లోని గదులు ముస్లిం 'ముసాఫిర్'లకు ఆశ్రయం కల్పించేందుకే ఉపయోగిం చాలి తప్ప వ్యాపారం చేసుకొనేందుకు ఉపయోగిస్తే ముస్లిం ప్రజానీకం సహించబోరని అన్నారు. ఇందులో నిర్మించిన సమావేశ మందిరాలు కూడా ముస్లిం వర్గాలకు మాత్రమే నామమాత్రపు అద్దెతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముస్లింల వివాహాలకు, శుభకార్యాలకు ఇతర ఏదైన ధార్మిక, సామా జిక సమావేశాలకు స్వల్ప ఫీజలకు ఇచ్చే విధంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో, వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలోనే నిర్వహించబడాలని విజ్ఞప్తి చేశారు. ప్రయివేటు వ్యక్తుల చేతులల్లో పడితే ఏ మహత్తర ఉద్దేశ్యంతో దీన్ని పూర్వీకులు నిర్మిం చారో అది నెరవేరదని అన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే దీని టెండర్లను




రద్దు చేసి, లీజుకు ఇచ్చే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

### లీజు టెండర్లు రద్దు చేయాలి

ముస్లిం వర్గాలు లీజుకు ఇవ్వటంపై నిరసన వ్యక్తం చేయటంతో హదావుడిగా రాత్రికి రాత్రే ఎంపీ కేశినేని చిన్ని గారి ఆఫీసు నుండి ఒక కమిటీను పార్టీలతో సంబంధంల లేకుండా ముసాఫిర్ ఖానా నియామకా పత్రాలు ఇచ్చారు. ముస్లింలలో అందరికీ చెందాల్సిన హక్కు ఒక్క టిడిపి లేదా కూటమి పార్టీల వారితో కమిటీని నింపటం కరెక్ట్ కాదు. అన్ని పార్టీల ముస్లింలకు కమిటీలో ప్రాతినిధ్యం ఇవ్వాలి లేదా పార్టీల రహితంగా కేవలం ముస్లిం సంఘాలకే ప్రాతినిధ్యం ఇస్తూ కమిటీ వేయాలి. టెండర్లు రద్దు చేయకుండా కమిటీ వేయటంలో మతలబు ఏమిటి? ముందు టెండర్లు ప్రతిపాదన విరమించుకున్నట్లుగా ప్రభుత్వం ప్రకటన ఇవ్వాలి. అపుడే ఇందులో ఏదోమర్మం ఉందన్న అనుమానాలు తలెత్తవు.

## వద్దు అన్నవారికి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి, కావాలి అని అడిగిన వారికి నిరుత్సాహం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా ప్రధాన కేంద్రమైన మచిలీపట్నంలో బ్రాహ్మణ కార్పొరేషన్ కు డైరెక్టర్ పదవి ఇవ్వకపోవడం పై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయని బ్రాహ్మణ సేవా సంఘం మచిలీపట్నం అధ్యక్షుడు, ఏ ఆర్ కే మూర్తి అన్నారు. శనివారం భాస్కరపురంలో ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన బ్రాహ్మణ సేవా సంఘం ఆత్మీయ సమావేశంలో ఏ ఆర్ కె మూర్తి మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో జిల్లా ప్రధాన కేంద్రమైన మచిలీపట్నం న కు బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పదవి రాకపోవడం పట్ల పలువురు బ్రాహ్మణులు అసంతృప్తిగా ఉన్నారని అన్నారు.గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించడానికి మచిలీపట్నంలో బ్రాహ్మణులు విశేష కృషి చేశారు అన్నారు.బ్రాహ్మణులు ఉన్నచోట అర్ధరాత్రి 12 గంటల వరకు ఓట్లు వేసిన దాఖలాలు పాలకులు గుర్తుంచుకోవాలి అన్నారు.నాకు పదవి వద్దు అంటున్న గుడివాడకు చెందిన ఆర్. ఎస్. ఎస్. వరప్రసాద్ డిం త్యాల కు బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి ఇవ్వడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. సాక్షాత్తు బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి కోసం జిల్లా మంత్రి కొల్లు రవీంద్ర రికమండు చేసి లెటర్ ఇచ్చిన మచిలీపట్నం నకు బ్రాహ్మణ కార్పొరేషన్ లో స్థానం దక్కకపోవడం శోచనీయమని అన్నారు.మిగతా కార్పొరేషన్లలో బ్రాహ్మణులకు మచిలీపట్నంలో ఎలాగో స్థానం కల్పించలేదు, కనీసం బ్రాహ్మణ జాతి ఎక్కువగా ఉన్న మచిలీపట్నంలో బ్రాహ్మణ కార్పొరేషన్ పదవి కూడా సాక్షాత్తు మంత్రి ఉండి కూడా రాకపోవడం లో ఆంతర్యం ఏమిటో ఎవరికి అర్థం కావడం లేదు అన్నారు.గత ఎన్నికల్లో కేసులు కూడా కట్టించుకుని పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని పాలకులు గుర్తించాలి అన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ లో పదవి మచిలీపట్నంలో రాకపోవడంపై బ్రాహ్మణులకు పాలకులు ఎంత మాత్రం గౌరవం ఇస్తున్నారో అర్థం చేసుకోవాలి అన్నారు. లోక సమస్త సుఖినోభవంతు అంటూ కోరుకునే బ్రాహ్మణులు రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు నాయకత్వాన్ని బలపరిచి అన్ని వర్గాలను కలుపుతూ రాష్ట్రంలో కూటమికి ఓటు బ్యాంకు బ్రాహ్మణులు తీసుకువచ్చారు అన్న విషయాన్ని చంద్రబాబుతో సహా, పాలకులు గుర్తించాలి అన్నారు.సమావేశం అనంతరం ఇటీవల జార్జి కార్మిషన్ హైస్కూల్లో హెడ్ మాస్టర్ గా పనిచేసే రిటైర్ అయిన ఆర్వి రమణను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు, జొన్నవిత్తుల మల్లికార్జున ప్రసాద్, ఎం. సుబ్రహ్మణ్యం, కానుకొలను ఫణి కిరణ్ శర్మ, వడ్డమన్నాటి మారుతి దివాకర్, కందుకూరి సత్యనారాయణ,నండూరి సోమ సదాశివరావు, వి ఎస్ ఎస్ ఆర్ శర్మ, కే. రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రులు పూర్తిచేసుకుని నిమజ్జనానికై బయలుదేరిన గణనాథులు..



**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ :** నవరాత్రుల పాటు విశేష భక్తి శ్రద్ధలతో పూజలు అందుకున్న విఘ్నేశ్వరుడిని నిమజ్జనం చేసే కార్యక్రమం కూడా చాలా ప్రత్యేకత సంతరించుకుంది. కానీ సినిమా పాటల హోరు, డి.జె సంగీతపు శృతి మించిన జోరు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని పలుచన చేస్తున్నాయి. అశ్లీల సాహిత్యం కూడా ఈ పాటలలో చోటు చేసుకుంటున్నది. ఇక వీరు పెట్టే డి.జె ధ్వని విషయానికి వస్తే ఇటీవల కాలంలో ఈ సంగీత వాయిద్యాల ధ్వనుల హోరుకు గుండె ఆగి కొందరు యువకులు కూడా మరణించారు. వినాయకుడి నిమజ్జనం ఊరేగింపు వస్తుందంటేనే మహిళలు చెవులలో దూది పెట్టుకుంటున్నారంటే, వారు ఎంత భయపడుతున్నారో అర్థమవుతుంది. ఎంతో భక్తిశ్రద్ధలతో సమాజ సహకారాలతో వినాయకుడిని పూజించిన వివిధ కమిటీలు నిమజ్జనం రోజు మైకుల హోరుతో అభాసుల పాలవుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో పెనుగంచిప్రోలు డౌన్ సెంటర్లో కల సిద్ధి వినాయకుని నిమజ్జనం ఆ ప్రాంతంలోని మహిళల ప్రత్యేక శ్రద్ధతో అందరినీ ఆకట్టుకుంది. భక్తిప్రపత్తులతో కూడిన పాటలకు ఒకే రంగుతో కూడిన చీరలు ధరించిన మహిళలు కోలాటం వేస్తూ, గ్రామ ప్రధాన రహదారులలో తీసుకుని వెళ్ళడం పలువురిని ఆకట్టుకుంది. వీరు గత అయిదేళ్లుగా వివిధ రంగుల చీరలు, అందరూ ఒకే విధంగా ధరించి ఈ విధంగా తీసుకొని వెళ్లడం సంప్రదాయంగా కొనసాగుతుంది. కమిటీ నిర్వాహకులు అందరూ సమీప బంధువులు కావడం, వారికి డౌను సెంటర్ పెద్దల ప్రోత్సాహం ఉండడం విశేషం. అర్థంపర్థం లేని సినిమా పాటలతో, డీజే బాక్సుల ధ్వని కాలుష్యంతో విమర్శల పాలవుతున్న నేటి రోజుల్లో డౌన్ సెంటర్ వినాయకుడి నిమజ్జనం సంప్రదాయబద్ధంగా కొనసాగటం ఆనందదాయకమని, అందరూ దీనిని ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయ రచయిత ముక్కా సత్యనారాయణ కోరారు.

## ఇండియన్ ఐఓబిచే నాగరాజు మాస్టారుకు సత్కారం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి కొండూరుకి చెందిన కవి తెలుగు పండితులు డాక్టర్ పెదగమళ్ళ నాగరాజు మాస్టారును విజయవాడ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జి కొండూరులో శుక్రవారం సాయంత్రం ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ నాయకులు కొండవీటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా తెలుగు పండితునిగా సేవలు అందిస్తూ తెలుగు భాషకు కృషి చేస్తున్న మాస్టారుకు డాక్టరేట్ తో పాటు ఆచార్య దేవోభవ, ఆంధ్ర రత్న, గురుబ్రహ్మ,గిడుగు రామ్మూర్తి, గుర్రం జాషువా, అబ్దుల్ కలాం, ఉగాది పురస్కారం తదితర అవార్డులు తీసుకొని తెలుగు భాష కు ఎంతో కృషి చేశారని అన్నారు. అసోసియేషన్ నాయకులు తిలక్, శివరాం ప్రసాదులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇటువంటి ఉపాధ్యాయులను సత్కరించుకోవడం సంతోషించదగిన విషయమని అన్నారు. నాగరాజు మాస్టారును సత్కరించుకోవడం తెలుగు భాషను సత్కరించుకో వడంగా అభివర్ణించారు సత్కరించినటువంటి వారిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డాక్టర్ల అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ పంజాల శ్రీనివాస్, డాక్టర్ లక్ష్మి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వి నారాయణరావు, ఆర్టీసీ చెకింగ్ ఇన్స్పెక్టర్ కాగితాల కొండలరావు,రిటైర్డ్ టీచర్స్ నాయకులు పజ్జూరు సురేంద్రబాబు, రిటైర్డ్ ఎండిఓ మరీదు వెంకటేశ్వర్రావు, కిరణ్,కిషోర్, రాజకుమార్ మాధవరావు, సుంకిరెడ్డి, వెంకటరావు తోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

## కిశోర వికాసం బాలికలకు "సంకల్ప" అవగాహనా




**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** "సంకల్ప" విషయంపై పది రోజుల ప్రత్యేక అవగాహనా కార్యక్రమంలో భాగంగా శనివారం ఐనపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలకు సంకల్ప విషయాలపై అవగాహన పెంపొందించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు మాట్లాడుతూ లింగ వివక్షత విడనాడాలని, లైంగిక వేధింపుల నుండి ఆత్మ రక్షణ పొందటం కోసం కరాటే లాంటి విద్యలు నేర్చుకోవాలని, బాల్య వివాహాలను అరికట్టాలని, సంపూర్ణ ఆహార ఆరోగ్యం కోసం పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, వ్యక్తిగత రుతుస్రావ పరిశుభ్రత పాటించాలని, నాణ్యమైన విద్యను పొందడం ద్వారా ఉపాధి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్ అబ్దుల్ సలీమున్నీసా మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, లింగ వివక్షత, పోష్ చట్టం ముఖ్య లక్ష్యాలు, ఆ చట్టం ప్రయోజనాలను కిశోర బాలికలకు అర్థమయ్యేలా వివరంగా చెప్పి, సంపూర్ణ అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎమ్.ఎల్.హెచ్.పీ. దేవరపల్లి ఆశాలత, మహిళా సంరక్షణ కార్యదర్శి అఖిలవాణి, ఆశావర్కర్లు స్వాతి, ఝాన్సీ రాణి అంగన్ వాడి కార్యకర్తలు గంగాభవాని, రాజ్యలక్ష్మి, పద్మ, ఉమామహేశ్వరి పాఠశాలలోని బాలికలు పాల్గొన్నారు.



## రిక్వెస్ట్ బస్టాప్ ఏర్పాటు చేయాలి

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు మండలం కట్టుబడిపాలెం గ్రామ పంచాయతీ ఎన్టీఆర్ కాలనీ వద్ద రిక్వెస్ట్ బస్టాప్ ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్ కోరారు. ఈ మేరకు కట్టుబడిపాలెం గ్రామ జనసేనపార్టీ నాయకులతో కలిసి ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ ఎ.వేణుగోపాల్ కు శనివారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ కట్టుబడిపాలెం పంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీ వద్ద రిక్వెస్ట్ స్టాప్ బోర్డు పెట్టిన గ్రామస్తులు ఎన్నిసార్లు డిపోకు వెళ్లి వినతిపత్రం ఇచ్చినా బస్సులు ఆపడం లేదన్నారు. కట్టుబడిపాలెంలో బస్సు దిగి రెండు కిలోమీటర్ల నడవాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఉదయం, రాత్రి స్కూల్, కళాశాల విద్యార్థులు అంత దూరం నడవాలంటే చాలా బాధగా ఉందన్నారు. సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్ మధ్యాహ్నం డిపో సూపర్ వైజర్ ను పంపించి తప్పకుండా అక్కడ బస్సులు ఆగేటట్టు చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా మహేష్, రవికుమార్, శివకృష్ణ, మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షులు వేములకొండకి అభినందనలు




**జి.కొండూరు మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆశీస్సులతో జి.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన వేములకొండ వెంకటేశ్వరరావుని పినపాక గ్రామంలోని వారి నివాసంలో మండలంలోని మునగపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి మిఠాయి తినిపించి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మునగపాడు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిట్టెం వెంకటేశ్వరరావు, భూక్య సాంబశివరావు నాయక్, గ్రామ సీనియర్ నాయకులు యన్నం జనార్దన్ రెడ్డి, బూత్ కన్వీనర్, కో కన్వీనర్ శీలం శేషురెడ్డి, చల్లా వీరాంజనేయులు, పినపాక గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ డెవెలప్మెంటల్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన అంకెం ఇందిరా ప్రియదర్శినికి సత్కారం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి కొండూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన వివిధ కార్పొరేషన్ కమిటీలలో మైలవరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆశీస్సులతో ఇరిగేషన్ డెవెలప్మెంటల్ కార్పొరేషన్కి సంబంధించి ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం నుంచి విజయవాడ పార్లమెంటు తెలుగు మహిళ కార్యదర్శి అంకెం ఇందిరా ప్రియదర్శిని డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా జి.కొండూరు మండల కేంద్రంలో వారి నివాసంలో, పోసాని కోటేశ్వరరావు, కుంటముక్కల పిఏసిఎస్ ఛైర్మన్ సుఖవాసి శ్రీహరి, భోజడ్ల పవన్, అంకెం సురేష్, ఇందిరా ప్రియదర్శిని ని శాలువాతో సత్కరించి, అభినందించారు.

## ఐనంపూడిలో రైతులకు యూరియా పంపిణి



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఐనంపూడి గ్రామంలో శనివారం రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి తెలిపారు. మండలంలోని సొసైటీలు అన్నిటికి కూడా రెండు మూడు రోజుల్లో యూరియా సరఫరా చేయబడుతుందని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. కావున రైతులందరూ ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని అందరికీ యూరియా సరఫరా కాగానే పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమం తహసిల్దార్ సిహెచ్. నవీన్ కుమార్, ఎస్సై బి.శ్రీను పర్యవేక్షించగా రెవిన్యూ, పోలీస్ సిబ్బంది వ్యవసాయ అధికారులకు సహకారం అందించారు.

## గుండెపోటుతో మృతిచెందిన బీఎస్పీ నేత ప్రభుదాస్



వత్సవాయి, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ : వత్సవాయి మండలం చిట్యాల. గ్రామం లో శనివారం గుండె పోటుతో మృతిచెందిన బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బహుజన సమాజ్ పార్టీ. నాయకులు కొదమల ప్రభుదాస్ మరణ వార్త తెలుసుకుని చిట్యాల స్వగృహంలో భౌతి కకాయానికి నివాళులర్పించిన ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి కెడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురామ్. ఈ సందర్భంగానెట్టెం రఘు రాం మాట్లాడుతూ,సామాజిక న్యాయం కోసం అంకితభావంతో పనిచేసిన ఆయన లాంటి నాయకుని కోల్పోవడం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని ప్రభుదాస్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులు ఈ లోటును భరించే ధైర్యం పొందాలని దేవుని ప్రార్థిస్తున్నాను అని అన్నారు.

## గోవర్ధన్‌ను ఘనంగా సత్కరించిన ఎన్‌యూజే నేతలు




అవనిగడ్డ, మేజర్ న్యూస్ : ప్రస్తుత సమాజంలో జర్న లిస్టు పాత్ర ప్రజలకు ప్రభు త్వానికి వారిది లాంటిదని ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎన్ ఆర్ ఐ బొబ్బా గోవర్ధన్ అన్నారు. శనివారం నేషన ల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) జాతీయ కార్యవర్గ సమావేశం విజయవాడ హోటల్ ఐలాపురం శ్రీరామ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బొబ్బా మాట్లాడుతూ జర్నలిస్టు సమాజానికి చేస్తున్న సేవలు మహోన్నతమైనవని కొనియాడారు. ఈ సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందిన తెలుగుదేశం నేత బొబ్బా గోవర్ధన్ ని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ అధ్యక్ష కార్యదర్శులు సురేష్ శర్మ, నారా యణ్ తివారీల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెన్ జాతీయ ఉపాధ్యక్షులు బడే ప్రభాకర్, కృష్ణాజిల్లా పెన్ అధ్యక్షులు గడ్డిపాటి సుదీర్, సింహాద్రి కృష్ణ ప్రసాద్, కోట వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం



అవనిగడ్డ మేజర్ న్యూస్ : రైతుల అవసరాల మేరకు యూరియా సరఫరా చేసి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం అవనిగడ్డ పి ఏ సి ఎస్ వద్ద రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేశవ్యాప్తంగా యూరియా కొరత ఉన్నప్పటికీ కేంద్రంలో ఎన్డీఏ భాగ స్వామ్య ప్రభుత్వంగా ఉన్న రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర రైతులకు ప్రణాళికతో యూరియా సరఫరా చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసా య శాఖ అధికారి జయప్రద అవనిగడ్డ పీఏసీఎస్ ప్రెసిడెంట్ మాదివాడ రత్నారావు, దివి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు,పీఏసీఎస్ మెంబర్లు కమ్మిలి మారీ బాబు, భోగాది చంద్రశేఖర్ రైతులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే కుమార్ రాజా



పమిడిముక్కల మేజర్ న్యూస్: మండల పరిధిలోని కూడేరు గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వ యంగా వారికి అందజేశారు. గ్రామానికి చెందిన సభావత్ జ్యోతి కి 23,920 రూపాయలు, ముళ్ళపూడి సురేష్ కు 32,100 రూపాయలు, బెల్లం మాలతి కి 39,729 రూపాయలు, కొణతం రవీంద్ర కి లక్ష రూపా యలు వంతున విడుదలైన చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భం గా ఆయన లబ్ధిదారులతో కొద్దిసేపు మాట్లాడి ప్రస్తుత వారి ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజుల పాటి శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకుడు జక్కా శ్రీనివాసరావు లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన బత్తుల నాగరాజు పార్థివదేహానికి మాజీ ఎమ్మెల్యే నివాళి



కోడూరు మేజర్ న్యూస్ : కోడూరు మండలం, విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన ప్రముఖులు మేస్త్రి బత్తుల నాగరాజు, శుక్రవారం అవనిగడ్డ – కోడూరు మార్గ మధ్యం లో, బైక్ అదుపుతప్పి ప్రమా దవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణిం చారు. శనివారం ఉదయం విశ్వనాథపల్లి గ్రామంలోని వారి నివాసం వద్ద నాగరాజు, పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, నాగ రాజు, ప్రమాదవశాత్తు మరణించడం చాలా బాధాకరమని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యంగా ఉండాలని అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో కోడూరు జడ్పిటిసి యాదవ రెడ్డి సత్యనారాయణ, విశ్వనాథపల్లి సర్పంచ్ కొప్పనాతి శేషు, వైసీపీ మండల కన్వీనర్ పరిశే మాధవరావు, వైసిపి కృష్ణాజిల్లా రైతు విభాగం కార్యదర్శి కొండవీటి నారాయణ రావు, వైసీపీ కృష్ణాజిల్లా యువజన విభాగం నాయకులు తణ్ణట్ రమేష్, కోడూరు టౌన్ నాయకులు బడే గంగాధర్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు వెన్న ప్రసాద్, వైసీపీ నాయకులు కోట సత్యనారాయణ బండే నాగరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన అన్నం లక్ష్మీ పెరుమాళ్ళే(90) పార్థివదేహానికి మాజీ ఎమ్మెల్యే నివాళి



కోడూరు మేజర్ న్యూస్ : కోడూ రు గ్రామానికి చెందిన ఆర్య వైశ్య ప్రము ఖులు అన్నం లక్ష్మీ పెరుమాళ్ళే (90), వయస్సు రీత్యా అనా రోగ్యం కార ణంగా మరణిం చారు. శనివారం ఉదయం వారి నివాసంలో పార్థివదేహానికి అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి పెరుమాళ్ళే, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోడూరు జడ్పిటిసి యాదవ రెడ్డి సత్యనారాయణ, వైసీపీ మండల కన్వీనర్ పరిశే మాధవరావు, కోడూరు టౌన్ అధ్యక్షుడు బడే గంగాధర్, నియోజకవర్గం ఎస్సీసెల్ అధ్యక్షులు వెన్న ప్రసాద్, వైసీపీ నాయకులు కోట పద్మావతి వరప్రసాద్, కోట సత్యనారాయణ బండే నాగరాజు పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విధులలో ఉన్న ఉద్యోగిని పిలిపించి కాల్ మనీ వ్యాపారస్తులు దాడి





నాగాయలంక సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ : నాగాయలంక గ్రామపంచాయతీ లో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న చిరుద్యోగి కైతేపల్లి వెంకటేష్ ను, చల్లపల్లి గ్రామ నివాసస్తుడు, ప్రముఖ వ్యాపారస్తుడు మండవ బాలవర్ధిన రావు తన సొంత ఆఫీసుకు పిలిపించి, కాల్ మనీ వ్యాపార విషయమై, విచక్షణ రహితంగా కొట్టి, తన అను చరులతో కొట్టించి, డబ్బులు లాక్కున్న వైనం ఇటీవల చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన సమాచారం మేర సంవత్సరం క్రితం తోట శ్రీను అనే వ్యక్తి ద్వారా ప్రముఖ వ్యాపార వేత్త మండవ బాల వర్ధిన్ రావు ఐదు లక్షల రూపాయలు గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిం చు నిరుద్యోగి వెంకటేష్ కు అప్పుగా కాళీ స్టాంప్ పేపర్స్ నోట్లు చెక్కులుపైన సంతకాలు చేయించుకుని కొంత డబ్బులు ఇచ్చారని తెలియజేశాడు. ఇచ్చిన డబ్బులు వడ్డీకే సరిపోతాయని అత్యధికంగా రోజుకు వెయ్యికి ఐదు రూపాయ లు చొప్పున కట్టవలెను అని బెదిరించిగా, పలుమార్లు మీ డబ్బులు మీరు తీసుకోండి అని బతిమిలాడుతున్న వినకుండా ఫోన్ పే ద్వారా కొంత డబ్బు లు చెల్లించిన, ఉద్యోగ రీత్యా వచ్చు జీతం మొత్తం కాల్ మనీ నిర్వహించు మీ ద్వారా మధ్యవర్తికి ఇచ్చానని, అయినా ప్రతి నిత్యము,గ్రామ పంచాయతీకి వచ్చి రోజు వేధింపులు గురి చేస్తున్నారని కుటుంబ సభ్యులకు తెలియజేసి తనకు ఉన్న పొలమును అమ్మి ఇస్తానని, వేరొక వ్యక్తి దగ్గర డబ్బులు అప్పుగా తీసుకొని ధనమును మధ్యవర్తి ద్వారా తీసుకొని బాకీ చెల్లిస్తానని కుటుంబ సభ్యులు తెలిపారు. వారు తెచ్చిన డబ్బులు సంచిలో ఉన్న డబ్బులు మొత్తం ఐదు లక్షల పదివేల రూపాయలు తన వద్ద నుండి లాక్కొని వడ్డీకే సరిపోయా యని తెలియపరచి, తమ రియల్ ఎస్టేట్ వ్యాపారాల గురించి అల్లరి చేస్తావా అంటు,కాల్ మనీ వ్యాపారస్తులు, టీమ్ మొత్తం మండవ బాలవర్ధిన్ రావు తోట శ్రీను వారి 3 గురు కుమారులు, బాల వర్ధిన్ రావు యొక్క అనుచరులు డబ్బులు నోట్లు ఇవ్వమని బెదిరించి డబ్బులు మొత్తం లాక్కుని నానా తిట్లు తిట్టి విచక్షణ రహితంగా కొట్టి చంపుతానని బెదిరించారని బాధితుడు పేర్కొన్నాడు. బూతులు తిడుతూ కొడుతూ, బీసీ కులస్తులు మీరు తాను ఏది చెబితే అది వినవలెను అని బెదిరించినట్లుగా తెలిపారు. ఈ విషయమై సామాజిక మాధ్యమాలలో వీడియో క్లిప్పింగ్స్, ఉద్యోగపై దాడి చేస్తున్న విధానం ప్రదేశం అన్ని వీడియో రికార్డింగ్స్ ఉన్నాయని, ఈ కాల్ మనీ వ్యాపా రస్తుడు వారి సమీప పార్ట్నర్స్‌పై రకరకాలుగా గ్రామ ప్రజలలో డిపార్ట్మెంట్ వారు ఏమి చేయుదు రని అని ఆలోచనలో పడుతున్నారు. ఈ విషయము పైన నాగయ్యలంక పోలీస్ స్టేషన్ వద్దకు రిపోర్టు ఇవ్వటానికి వెళ్లిన వెంకటేష్ ని నువ్వు కంప్లైంట్ ఇచ్చిన పోలీస్ వారికి డబ్బులు ఇచ్చి అయినా మేము బయటకు వస్తామని చెప్పి, నిన్ను చంపిన నీకు దిక్కులేదు సాక్ష్యం ఎవరూ చెప్పరు అని కులం పేరు పెట్టి అసత్య పదజాలంతో మండవ బాలవర్ధినరా వు, తోట శ్రీను నా నా హంగామా చేసినట్లుగా బాధితుడు తెలిపాడు. పోలీస్ స్టేషన్కు వెళ్లగా విధుల్లో ఉన్న సిబ్బంది గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ఉండుట చేత పోలీసు వారు తన కంప్లైంట్ నమోదు చేయ లేదని వారిని పిలిపించే మాట్లాడతామని తెలిపారని, వారి దాడిలో గాయప డిన వెంకటేష్ కుటుంబ సభ్యులు వెంటనే అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి జాయిన్ చేశారు. నాగాయలంక గ్రామంలో కాల్ మనీ చేసే వ్యక్తులు నుండి అక్రమ వెంచర్లు వేసి వారి అనుచరులు ద్వారా విక్రయించే మండవ బాల వర్ధినరావు ఇంటి పన్నుల విషయమై సహకరించలేదని ఉద్దేశ్యంతో బిజినెస్ పార్ట్నర్ అయిన తోట శ్రీను, వారి కుమారుల నుండి అనుచరుల నుండి ప్రాణ రక్షణ కల్పించాలనిపై అధికారులను గ్రామపంచాయతీ చిరు ఉద్యోగి, బిల్ కలెక్టర్ వెంకటేష్ వేడుకొంటున్నాని, శనివారం మీడియాతో తెలియపరిచాడు.

## అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభోత్సవాలు



బంటుమిల్లి మేజర్ న్యూస్: పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం మణిమేశ్వరం గ్రామంలో శనివారం అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభత్సవాలు చేశారు. మండలంలో మణిమేశ్వరం గ్రామంలో60 వేల లీటర్ల సామర్థ్యం గల సంపును రూ. 43.60 లక్షల విలువగల గ్రామ పంచాయితీ భవనమును, రూ. 23.94 లక్షల విలు వగల రైతు సేవా కేంద్ర భవనము ప్రారంభించారు. ఈసందర్భంగా పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలు పూర్తిగా ఉచితంగా ప్రయాణించేందుకు స్త్రీ శక్తి పథకం అమలు చేసామన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు, ప్రజల జీవితాల్లో భద్రత, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, అమరావతి – పోలవరం, అభివృద్ధి కార్యక్రమాలు, ఇవ్వని కూటమి ప్రభుత్వం పాలన విజయానికి నిదర్శనం అని అన్నారు. అలాగే 204 అన్నా క్యాంటీన్లు, ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 4000, ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఫస్ట్ క్లాస్ నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు తల్లికి వందనం, రోడ్ల గుంతలు పూడిక, భవిష్యత్తు ప్రణాళికలు, భర్త చనిపోయిన వారికి భాగస్వామి భార్యకు 4000, మెగా డీఎస్సీ, నాణ్యమైన కంపెనీల ద్వారా యువతకు భవిష్యత్తు అని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళా




**పామర్రు మేజర్ న్యూస్ :** అధిక సంఖ్యలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. నిరుద్యోగ యువత యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకుని జీవితం స్థిరపడాలని ఆయన సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు శనివారం పామర్రు మండలం కురుమద్దాలిలోని రూరల్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో "జాబ్ మేళా" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తోపాటు జనసేన పార్టీ తాడిశెట్టి నరేష్ కూడా పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాలో జోయాలుక్కాస్ జ్యూవెలరీ, బంధన్ బ్యాంకు లిమిటెడ్, మెడ్ప్లస్ హెల్త్ సర్వీసెస్ లిమిటెడ్, శ్రీ రామసాయి ఆఫీస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, కురాకు ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్, మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, పేటిఎమ్, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్ వంటి ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా. పి.నరేష్ కుమార్ తెలిపారు. మొత్తం 141 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా, వారిలో 54 మంది అభ్యర్థులు ఎంపికయ్యారని, మరో 18 మంది ఫైనల్ స్థాయి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని తెలిపారు.ఈ కార్యక్రమం లో పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, విజయ భారతి, నైపుణ్యాభివృద్ధి సంస్థ డిస్ట్రిక్ట్ ప్లేస్మెంట్ ఆఫీసర్ తుర్లపాటి మధు, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ టి.గుణరంజన్, సిబ్బంది వై. చంద్రశేఖర్, ఎమ్.కావ్య, ఎ.వినయ్ కాంత్, టి.మనోజ్, కె.నవీన్ కుమార్, ఎన్.నాగాంజనేయులు, పి.శేషు బాబు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని నిమ్మగడ్డలో కృష్ణాన ది పాయలో శుక్రవారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. నదిలో కొట్టుకువచ్చిన మృతదేహం నిమ్మగడ్డ వద్ద ఎత్తిపోతల పథకం సమీపానికి చేరటంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. బ్లూ కలర్ ప్యాంటు, బిస్కట్ రంగు చారల చొక్కా కలిగిఉన్న పురుషుని మృతదేహం వయసు 45 - 50 ఏళ్ల లోపు ఉండవచ్చని అంచనావేస్తున్నారు. గుర్తుపట్టేందుకు వీల్లేనివిధంగా ముఖం, శరీరం పూర్తిగా పాడైపోయిఉంది. మరణించి రెండు వారాలకు పైగా అయి ఉంటుందని భావిస్తున్నారు. వీఆర్వో పెనుమూడి వెంకటేశ్వరరావు శవపంచనామా నిర్వహించగా, చల్లపల్లి ఎస్‌ఐ పివిఎస్.సుబ్రహ్మణ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రి వైద్యులు సంఘటనా ప్రదేశానికి వచ్చి మృతదేహానికి శవపరీక్ష నిర్వహించగా అనంతరం ఖననం చేశారు.

## సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికైన సూర్యం బాబును సత్కరించిన జనసేన నేతలు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికైన పరదక్షిణ సత్యం బాబు ను శుక్రవారం సాయంత్రం చల్లపల్లి మండల జనసేన నేతలు ఘనంగా సత్కరించారు. చల్లపల్లి మండలం, లక్ష్మీపురం గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన సూర్యం బాబు కానిస్టేబుల్ గా ఎంపిక కావడంతో జనసేన నాయకులు తన నివాసం వద్ద సూర్యం బాబును సత్కరించి ఆశీర్వాదాలు అందించారు. సివిల్ కానిస్టేబుల్ గా ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి అందరి మన్ననలు పొంది మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కోడాలి మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట కనకదుర్గ, మంగళాపురం నీటి సంఘ అధ్యక్షులు నూకల సురేష్, అదపా రాంబాబు, లక్ష్మీపురం పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ దాసరి సురేష్, లక్ష్మీపురం పిఎసిఎస్ సభ్యులు సూదాని పూర్ణచంద్రరావు,చల్లపల్లి మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు తోట మురళి, మిరియాల జితేంద్ర, జనసేన పార్టీ నాయకులు సూదాని నందగోపాల్, అనుమకొండ పూర్ణచంద్రరావు, ఎం రంజిత్ కుమార్,పంచాయతీ వార్డు మెంబర్ తోట దుర్గాప్రసాద్, పినిశెట్టి నిరంజన్, సుధాని అనిల్, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కెవిఆర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం




**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 6,మేజర్ న్యూస్ :** కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శనివారం నాడు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు పిల్లలే ఉపాధ్యాయుల పాత్ర పోషించి, పాఠ్య బోధన, క్రమశిక్షణ నిర్వహణ చేసినారు. సాయంత్రం నాలుగు గంటలకు జరిగిన కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు జనగా మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించ దం వలన పిల్లలలో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని,ఉపాధ్యాయులకు పిల్లలకు మధ్య అనుబంధం పెరుగుతుందని అన్నారు. ప్రధానోపాధ్యాయు రాలు జలజకు ఉపాధ్యాయుల పాత్ర పోషించిన విద్యార్థులు అందరూ కలిసి సన్మానం చేయగా, ఆయా విద్యార్థులు వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులకు సన్మా నం చేసి వారితో సత్కారం పొందారు. కొందరు విద్యార్థి ఉపాధ్యాయులకు హెచ్ఎం స్వయంగా సన్మానం చేయుట విశేషం. కార్యక్రమం మొత్తాన్ని తెలు గు ఉపాధ్యాయులు దైదా దానయ్య, బాణావతు రాములు చక్కగా సమన్వ యం చేశారు. లెక్కల ఉపాధ్యాయులు గాయత్రి, హిందీ ఉపాధ్యాయుడు పీవీ నాగరాజులకు ప్రత్యేక సత్కారం చేశారు. చదువు విలువ గూర్చి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చక్కగా ఆకట్టుకున్నాయి. ఎనిమిదో తరగతి విద్యార్థులు గురువు విలువ గురించి చేసిన ప్రసంగం, పదవ తరగతి విద్యార్థులు తిరుమలేశ్వరి, సంజనలు చేసిన వ్యాఖ్యానం పలువురు ప్రశంసల కు నోచుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముక్కా సత్యనారాయణ, సుబ్బారావు, జె మోహనరావు,సాంబశివరావు, వెంకటేశ్వరరావు, లీల, సుమలత, భారతి, కరుణ, ఉష, కమల, మీరా తదితరులు పాల్గొన్నారు.



## ఐలూరు శ్రీ రామేశ్వర స్వామి దేవాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** దక్షిణ కాశీగా పేరుగాంచిన తోట్లవల్లూరు మండల పరిధిలోని ఐలూరు గ్రామంలో గల శ్రీ గంగా భవాని పార్వతీ సమేత శ్రీ రామేశ్వర స్వామి వారి దేవాలయమునకు నూతన ట్రస్ట్ బోర్డ్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవములో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ కమిటీ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం ప్రసాద్ లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ మిషన్ డైరెక్టర్‌గా నియమితులైన కృష్ణ



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** ఏపీ స్టేట్ అగ్రికల్చర్ మిషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా నియమితులైన తోట్లవల్లూరు జనసేన పార్టీ మండల అధ్యక్షులు శనివారపు కృష్ణ సుమన్‌ను శనివారం ఆ పార్టీ నాయకులు కలిసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. తోట్లవల్లూరు మండలం యా కమూరు గ్రామంలో కృష్ణ సుమన్ ఇంటికి వచ్చిన పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, పార్టీ పామర్రు మండల అధ్యక్షులు గుంప గంగాధర్ రావు, రాపర్ల ఎంపీటీసీ సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు, తోట్లవల్లూరు మండల ఉపాధ్యక్షులు తోట గోపి, మండల ప్రధాన కార్యదర్శి బర్మా అశోక్, పమిడిముక్కల మండల కమిటీ సభ్యులు గూడవల్లి వీరబాబు కృష్ణ సుమన్‌కు శుభాకాంక్షలు తెలిపి ఆయనను ఘనంగా సత్కరించారు.

## గణనాథునికి వీడ్కోలు పలుకుతున్న గౌరవరం ఆర్‌సిపి యూత్



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ :** ఎవరెవరు గ్రామంలో రాగి చెట్టు సెంటర్లో యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ విఘ్నేశ్వర స్వామి వారు నిమజ్జనం .9 రోజులు శ్రీ విగ్నేశ్వర స్వామి వా రికి వైభవంగా పూజలు నిర్వహించి శనివారం అత్యంత వైభవంగా గ్రామోత్సవం జరిపి వేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మీనర సింహస్వామి వారి సన్నిధానంలో కృష్ణా నదిలో నిమజ్జనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 30 సంవత్సరాల నుండి ఆ ప్రాంతంలో వినాయకుని ఏర్పాటు చేసి వైభవంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. స్వామివారి నిమజ్జన కార్యక్రమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు మేజర్ న్యూస్:** వినాయక నవరాత్రుల లో భాగంగా పామర్రుటౌన్ లో ఏర్పాటుచేసిన పలు వినాయకుల విగ్రహాలకు స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా శనివారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పామర్రు టౌన్‌లో జరిగిన గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అలాగే కోటిరెడ్డి పేటలో జరిగిన పూజా కార్యక్రమంలో కుమార్ రాజా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొని స్వయంగా భక్తులకు వడ్డన చేశారు. ఈ కార్యక్రమాలలో కుమార్ రాజాతో పాటు జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాటిశెట్టి నరేష్, తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 60 శాతం తగ్గింపు ధరతో జైపూర్ రగ్స్ 'రగ్ ఉత్సవ్' ప్రారంభం

**తిరుపతి, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ :** జైపూర్ రగ్స్ 'రగ్ ఉత్సవ్' ప్రారంభించామని జైపూర్ రగ్స్ డైరెక్టర్ యోగేష్ చౌదరీ, డైరెక్టర్ తెలిపారు. ఈ రగ్ ఉత్సవంలో చేతితో తయారు చేసిన 14 వేలకు పైగా రగ్స్ ప్రదర్శనలో కలవన్నారు. భారతీయ నేతదారులు మన సంప్రదాయ ఆత్మను ఆధునిక డిజైన్‌తో తీర్చిదిద్దారన్నారు. ఈ సారి ఉత్సవం మరింత వైభవంగా ఉండన్నారు. ఈ ఏడాది రగ్ ఉత్సవ్ 2025లో ప్రత్యేకంగా ఎంపిక చేసిన కలెక్షన్‌లో ఆలం, జెనెసిస్, సవానా, కన్స్ట్రక్షన్, దా హాస్, వుండర్‌కమ్మర్, కాలిడో, క్లాన్, బేసిస్, లాకునా, ఎర్బే, ఇండస్‌బార్, నోమాడిక్ థ్రెడ్స్, అకార్, కాంటూర్ వంటి సిగ్నేచర్ కలెక్షన్‌లు ఉన్నాయన్నారు. గ్రామీణ కళాకారుల ఉపాశక్తి నుంచి నేరుగా పుట్టుకొచ్చిన సుమారు 200 ప్రత్యేకమైన మంచాహా రగ్స్ కూడా ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణ అన్నారు. రెండు వేల వింటేజ్ రగ్స్ (30-50 ఏళ్లు), 250 యాంటిక్ రగ్స్ (100 ఏళ్లకు పైబడినవి) కలవన్నారు. ఇవన్నీ చూస్తే ఇది అత్యంత విస్తృతమైన రగ్ ప్రదర్శనలలో ఒకటిగా నిలుస్తుందన్నారు. ప్రపంచ వ్యాపార




పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో ఎగుమతులపై అధిక పన్నులు ఉన్న ఈ సమయంలో మొదటిసారి మొత్తం కలెక్షన్‌పై 60 శాతం వరకు తగ్గింపు అందిస్తున్నామని పేర్కొన్నారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన డిజైనర్ రగ్స్ మరింత అందుబాటులోకి వచ్చాయన్నారు. రగ్ ఉత్సవ్ కేవలం డిజైన్ ప్రదర్శన మాత్రమే కాదన్నారు. ఈ అద్భుత కళాఖండాలను ఇంతకుముందెన్నడూ లేని ధరల్లో అందిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం జరిగే రగ్ ఉత్సవ్ ఒక ప్రత్యేకమైన సేవా కార్యక్రమానికి అనుసంధానమై ఉంటుందన్నారు. 2025లో ఈ ఉత్సవం ద్వారా వచ్చిన ఆదాయం గ్రామీణ నేతదారుల ప్రాంతాల్లో ఆరోగ్య సదుపాయాలు, శుద్ధమైన తాగునీటి వసతులు ఏర్పాటు చేయడానికి వినియోగించనున్నామని తెలిపారు. రగ్ ఉత్సవ్ 2025ను జైపూర్ రగ్స్ ప్రధాన షోరూమ్‌లలో ఉంటాయన్నారు. ఢిల్లీ, ముంబై, చెన్నై, రాయ్‌పూర్, జైపూర్, గుజరాత్, బెంగళూరులో కూడా కలవన్నారు. జైపూర్ రగ్స్ www.jaipurrugs.com/in వెబ్‌సైట్ ద్వారా కూడా అందుబాటులో కలవన్నారు.

## ఆహార కల్తీ, ఎక్స్‌పైరీ కేసులను విచారించి రూ.6.51లక్షల అపరాధ రుసుం విధింపు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ శనివారం ఆమె చాంబర్లో ఆహార కల్తీ, ఎక్స్‌పైరీ కేసులపై కోర్టు కేసులను విచారించి, అపరాధ రుసుముగా 6 లక్షల 51, వేల రూపాయలు అపరాధ రుసుం విధించడం అయినదని ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో మిస్-బ్రాండెడ్ సాయి అంబికా ట్రిపుల్ రిఫైన్డ్ సాల్ట్ శ్రీ తిరుమల శ్రీనివాస జనరల్ మర్చంట్స్ న్యూ ఫర్మ్, సాయి వాసవి ట్రేడర్స్, టౌన్, విజయవాడ నుండి మొత్తం 10 వేల రూపాయలు, లైసెన్స్ రెన్యూ చేయనందుకు శ్రీ ఆంజనేయ రెస్టారెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, భవానీపురం, విజయవాడ నుండి 50 వేల రూపాయలు, ఎక్స్‌పైర్డ్ చాక్లేట్లు, మిస్-బ్రాండెడ్ కూల్ డ్రింక్స్- అలంకార్ స్వీట్స్ & బేకర్స్, గాంధీ నగర్, విజయవాడ నుండి 1 లక్ష 20,వేలు రూపాయలు, ఎక్స్‌పైర్డ్ సన్ డ్రాప్ రిఫైన్డ్ సన్ ఫ్లవర్ ఆయిల్ మోర్ రిటైల్ లిమిటెడ్, తిరువూరు నుండి 2 లక్షల రూపాయలు, సబ్ స్టాండర్డ్- దుర్గా నెయ్యి ఫ్రెష్ & ప్యూర్ మోడరన్ మార్ట్, భవానీపురం, దుర్గా డైరీ, విజయవాడ నుండి 80 వేల రూపాయలు ఎక్స్‌పైర్డ్ -ఫ్లేవర్స్ / ఎసెన్సెస్, మిస్-బ్రాండెడ్ ఫ్రోజెన్ డిస్సర్ట్స్ / ఐస్ క్రీమ్స్ విజేత ఫ్రోజెన్ ఫుడ్స్, చందర్లపాడు నుండి 30వేల రూపాయలు సబ్ స్టాండర్డ్- ఫ్రోజెన్ డిస్సర్ట్స్ - విజేత ఫ్రోజెన్ ఫుడ్స్, చందర్లపాడు నుండి 20 వేల రూపాయలు, లైసెన్స్ లేనందున జామియా హిదయతుల్ బానాథ్ మదర్సా, సింగ్ నగర్, విజయవాడ నుండి 1 లక్ష రూపాయలు, సబ్ స్టాండర్డ్ టీ డస్ట్ న్యూ అభిషేక్ ట్రేడింగ్ కంపెనీ, స్వాతి ఎంటర్ ప్రయిసెస్, 1 టౌన్, విజయవాడ వారికి 21వేల రూపాయలు సబ్ స్టాండర్డ్- వేరుశెనగ గుళ్ళు కన్యకా రైస్ & జనరల్ స్టోర్స్, భవానీపురం, విజయవాడకు 20 వేల రూపాయలు అపరాధ రుసుముగా విధించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. విచారణలో జిల్లా ఆహార తనిఖీ అధికారి యన్. రమేష్ బాబు, సహాయ ఆహార నియంత్రణాధికారి బి. శ్రీనివాస్ ఉన్నారు.

## కార్పొరేషన్ల అభివృద్ధికి మహిళా డైరెక్టర్లు కృషి చేయాలి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** వివిధ కార్పొరేషన్లకు డైరెక్టర్లుగా ఎంపికైన మహిళ డైరెక్టర్లు తమ తమ కార్పొరేషన్ల అభివృద్ధికి, పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు కోరారు. శనివారం స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇటీవల వివిధ కార్పొరేషన్లకు ఎంపికైన మహిళా డైరెక్టర్లు కనపర్తి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమకు పదవులు తగ్గడంలో కృషి చేసిన కనపర్తికి కృతజ్ఞతలు తెలిపి ఆయనను శాలువాతో సత్కరించారు.



అనంతరం రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పైడిపాముల కృష్ణకుమారి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పైడిపాముల స్వప్న, రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్ బోలెం నాగమణిల ను కనపర్తి శ్రీనివాసరావు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఘంటశాల మార్కెట్ కమిటీ చైర్మన్ తోట కనకదుర్గ,చల్లపల్లి ఎంపీపీ కోట విజయ రాధిక, తెలుగుదేశం పార్టీ నాయకులు కర్రా సుధాకర్, పరుచూరి దుర్గా ప్రసాద్, విశ్వనాథపల్లి పాప, బండే కనకదుర్గ, బచ్చు హనుమాన్, పరిసే మౌళి, మల్లంపాటి లీలా,కొల్లూరి ఇమ్మనియేలు,కమ్మిలి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## జ్వర కేసులపై సమీక్ష



**గన్నవరం, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ :** జ్వరం కేసులు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా వైద్య, ఆరోగ్యాధికారి ఆదేశాల మేరకు జిల్లా టీకాల అధికారి డాక్టర్ ప్రేంఛంద్ పర్యటన చేపట్టి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముస్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీ హర్ష, ఆత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జీతేందర్, పెదవుటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుజీత, గన్నవరం సముదాయ ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు.

**సమీక్షలో అధికారులు తీసుకున్న ముఖ్య నిర్ణయాలు..**

ప్రతి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి జ్వరంపై సర్వే నిర్వహించాలి. ఎడీస్ దోమల గుడ్లు, లార్వా కోసం ప్రత్యేక పరిశీలన చేయాలి. జ్వరంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి మలేరియా, డెంగీ నిర్ధారణ పరీక్షలు చేయాలి. పరిస్థితులకు అనుగుణంగా గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి. అలాగే గ్రామాల్లో దోమల నివారణ చర్యలు, పరిసరాల పరిశుభ్రత కోసం పంచాయతీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది కలిసి కృషి చేయాలని సూచించారు.

## నేరస్తుల గుండెల్లో గుబులు పుట్టించడానికి సిద్ధమవుతున్న పోలీస్ డాగ్

### జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పోలీస్ జాగిలం అంటే మామూలు శునకాలు కాదు. నేరస్తులను పట్టించే పోలీస్ డాగ్స్. హత్యలు, దోపిడీలు, దొంగతనాలు జరిగితే సాయం చేసే పోలీస్ జాగిలాలు. కేసు ఏదైనా పోలీస్ వారికి సహాయకారిగా ఉండే పోలీస్ జాగిలాలకు అదనంగా మరొక పోలీస్ జాగిలం 11 నెలల శిక్షణా కాలం ముగించుకొని శిక్షణాకాలంలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకుని ట్రైనింగ్ ఇచ్చిన హ్యాండ్లర్స్ కే కాక కృష్ణా జిల్లా పోలీస్ శాఖకు ఎంతో గౌరవాన్ని తీసుకొచ్చింది.అంతేకాక ఒక పోలీస్ డాగ్ కేవలం ఒక విధమైన అంశంలో మాత్రమే నిష్ణాత కలిగి అందులో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ నేరస్థులను పట్టిస్తుంది. అయితే కృష్ణాజిల్లా పోలీస్ శాఖలోకి నూతనంగా ప్రవేశించిన "విక్టర్" అనే పోలీస్ జాగిలం నేరస్తులను పట్టుకోవడంలో మాత్రమే కాక ఎక్స్ప్లోజివ్ గుర్తించడంలో కూడా అత్యుత్తమ ప్రతిభ కలిగి ఉంది.కృష్ణాజిల్లా పోలీస్ శాఖలో 2 లక్షణాలు ఒకే జాగిలంలో కలిగి ఉన్న డాగ్ ఇదే ప్రథమం అని ఎస్పీ తెలిపారు.కృష్ణా జిల్లా పోలీస్ శాఖలో డాగ్ స్క్వాడ్ మరింత బలపడింది.ఆధునిక సాంకేతికతతో పాటు శిక్షణ పొందిన నూతన జాగిలం చేరికతో జిల్లా పోలీస్ విభాగం దర్యాప్తు సామర్థ్యం పెరిగిందని, దీని ద్వారా దర్యాప్తు, నేర పరిశోధన నేరస్తులను పట్టుకోవడం మరింత సులభం అవుతుందని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు తెలియజేశారు.ఈ జాగిలం 11 నెలలపాటు ప్రత్యేక శిక్షణ పొందుతూ, నేర పరిశోధనలో కావలసిన అన్ని నైపుణ్యాలను సంపాదించింది. తన ప్రతిభను ప్రదర్శిస్తూ రాష్ట్ర స్థాయి పోటీలలో మూడవ స్థానం సాధించి, కృష్ణా జిల్లా డాగ్ స్క్వాడ్ కు గౌరవాన్ని



తీసుకువచ్చింది.ఈ జాగిలానికి సంబంధించిన హ్యాండ్లర్స్ను జిల్లా ఎస్పీ శిక్షణ కాలంలో జాగిలానికి ఏ విధమైన శిక్షణను అందించేది, తెలుసుకొని ఆ డాగ్ ఏ రకమైన అంశంలో ప్రతిభ కలిగిందో తెలుసుకున్నారు. రాష్ట్రస్థాయిలో మూడవ బహుమతి పొందినందుకు ప్రత్యేకంగా ఎస్పీ అభినందించారు.ఈ జాగిలాన్ని శిక్షణ పొందిన కాలంలో ప్రతి విషయంలోనూ అత్యుత్తమ ప్రతిభ చూపినందుకు, దానితోపాటు పనిచేసిన ఇద్దరు హ్యాండ్లర్స్ అయినా డి.నవీన్ బాబు, కె.బాబురావు ను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. వారి కృషి వల్లే ఈ విజయాన్ని సాధ్యమైందని ప్రశంసించారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూ కృష్ణా జిల్లా పోలీస్ శాఖలోకి కొత్త జాగిలం చేరికతో దర్యాప్తు మరింత శక్తివంతమవుతుంది. ఈ జాగిలం రాష్ట్రస్థాయిలో మూడవ స్థానం సాధించడం మనందరికీ గర్వకారణం. హ్యాండ్లర్స్ కృషి ప్రశంసనీయము.ప్రజలకు మరింత భద్రత కల్పించడంలో పోలీస్ డాగ్ స్క్వాడ్ వినియోగం ఎంతో కీలకం అవుతుందని పేర్కొన్నారు.



## రైతులు పంటకు కావలసినంత యూరియా ఒకేసారి నిల్వ పెట్టుకోవద్దు : ఈవో

**కోడూరు మేజర్ న్యూస్ :** రైతులు పంటకి కావాల్సినంత యూరియా ఒకేసారి నిల్వ పెటొద్దని యూరియా నిరంతరంగా వస్తూనే ఉంటుందని రైతులు అధైర్య పడవద్దని కోడూరు మండల వ్యవసాయ అధికారి ఎం శ్రీధర్ తెలిపారు. శనివారం కోడూరు పి ఎస్ సి ఎస్ వద్ద యూరియా పంపిణీ పిఎసిఎస్ త్రిసభ్య కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులు యూరియా మీదే ఆధార పడవలసిన అవసరం లేదని ఇదే ధరకు మార్కెట్లో నానో యూరియా లిక్విడ్ దొరుకుతుందని నానో యూరియా లిక్విడ్ ఒక లీటర్ ఒక బస్తా యూరియాతో సమానంగా పనిచేస్తుందన్నారు. ప్రస్తుతం కోడూరు పిఎసిఎస్ కు 330 బస్తాల యూరియా వచ్చిందని ఒక్కొక్క రైతుకు ఒక్కొక్క బస్తా చొప్పున 330 మంది రైతులకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు పూతబోయిన కరుణ కుమార్, సభ్యులు పూత బోయిన శ్రీనివాసరావు, మల్లా వెంకటేశ్వరరావు, సీఈఓ నగరాయులు, కూటమి నాయకులు కోట రాంబాబు, వేములపల్లి రాజేష్, కాగిత రామారావు,పూత బోయిన సాయి బాబు, వేములపల్లి శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ బహుకరణ



**మొవ్వ మేజర్ న్యూస్ :** కూచిపూడి శ్రీ సిద్దేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాలకు ఏలేశ్వరపు, ప్రశాంత్ (ఫ్రీలాన్సర్), అతని స్నేహితులు కలిసి 50వేల విలువ గల కంప్యూటర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అమిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరికి అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లంకపల్లి శ్రీనివాసరావు, పలువురు ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల జీవితాల్లో విద్యా వెలుగు నింపేది గురువులే..



**గన్నవరం, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ :** విద్యార్థుల జీవితాల్లో చదువు అనే వెలుగు నింపేది గురువు లేనని వీకేఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డి శ్రీనివాసరావు అన్నారు. శనివారం కళాశాల సెమినార్ హాలులో డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థుల ఆధ్వర్యంలో గురువుల అభినందన సన్మాన కార్యక్రమం జరిగింది. 10 మంది అధ్యాపకులను ఘనంగా సన్మానించి తమ అభిమానం చాటుకున్నారు.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తల్లిదండ్రులను, గురువులను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. మన ఎదుగుదల అనేది తెలివితేటలతో వేసే తొలి అడుగుతోనే ఉంటుందన్నారని చెప్పారు. చదువు అనే వజ్రాయుధాన్ని సొంతం చేసుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడం చాలా సులభమని చెప్పారు.గురువుని ఆదర్శంగా తీసుకున్న వారి జీవితం ఎంతో ఉన్నతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నవీన్, బాలచంద్రుడు, రాంబాబు,తేజ కుమారి, దుర్గ భవాని, ప్రమీలారాణి పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ, నందిగామ రూరల్, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999